(13)

# సుడిగాలిలోని దీపం

రచన :
శ్రీమతి ఆర్. వసంత

ఆరోజు అనుకున్న టైంప్రకారం గోపిబాబు ఉదయం 5 గంటలకు వచ్చాడు, ఎదురుగావస్తున్న పనిమనిషి సీతాలునుచూచి 'సీతాలు అమ్మగారితో నేను వచ్చానని చెప్తావా?' అన్నాడు.

సీతాలు 'కూర్చోబాబు! మీరు వస్తారని తెలిపారు. అమ్మగారు ఎక్కడికో వెళ్ళాలని ఉదయం 5 గంటలకే స్నానంచేసి, డ్రస్ చేసుకొంటున్నారు. ఐదునిమిషాల్లో వస్తారు' అన్నది.

మరో ఐదునిముషాల్లో రాధ హాలులోవచ్చి 'బాబు ఎంతసేపు అయింది వచ్చి' అంటూ సీతాలువైపుచూచి 'బాబుకు నాకు కాఫీ తీసుకరా' అన్నది.

గోపిబాబు సోఫాలో కూర్చొనివున్న రాధాదేవినిచూచి ఆశ్చర్యంతో చూడసాగాడు. తనకండ్లను తానే నమ్మలేక పోయాడు. పట్టుచీర కట్టుకొని, సాక్షాత్తు లక్ష్మీదేవీలాగ వుండడంచూచి, అలాగే చూస్తూ వుండిపోయాడు.

'గోపి, గోపి' అని అతని భుజంపట్టి రాధాదేవి పూప డంతో యీలోకానికి వచ్చిన గోపిబాబు, 'హూ....హూ ..' మరేమి లేదమ్మ! మిమ్మల్ని చూడగా సాక్షాత్తు లక్ష్మీదేవి లాగ వున్నారు. పోయినజన్మలో మీరు నాకు తల్లిగానో, లేక అక్కగానో వుండివుండాలి. మీపాదాలకు నమస్క రించి, కండ్లకు అద్దుకోవాలని వుంది' అని వంగి నమస్క రిస్తూవుంటే....

ఆనందంతో రాధాదేవి వారిస్తూ కౌగలించుకొని ఆనం దంతో, 'చాలు తమ్ముడు, చాలు. నాకు తమ్ముడులేని కొరతను తీర్చావు. మొదటినుండి ఎందుకో ఎనలేని ప్రేమ, ఆప్యాయత కలిగింది' అన్నది.

ఇంతలో సీతాలు కాఫీ తీసుకొనిరాగా కాఫీకప్పు ఒకటి గోపికి అందించి తాను తీసుకొని త్రాగసాగింది.

కాఫీ కప్పులు సీతాలుకు అందిస్తూ, 'అక్కా! నన్ను ఎందుకు యింతత్వరగా రమ్మన్నారు' అన్నాడు గోపి.

'మరేం లేదుబాబు! ఈరోజు రంగన్నకూతురు గౌరికి పెండ్లి. అమ్మాయి తల్లిలేనిపిల్ల పాపం. ఎఱ్ఱగా,ముద్దుగా, అందంగా వుంటుంది. పదేపదే తనపెండ్లికి రావాలని, పిల వడంవలన వెళ్లాలని వుంది. అని టైం చూచుకొని 'అరే టైం 6-30 అయిందే, అని గోపివైపుచూసి వెళదాం పద' అని యిరువురు పెండ్లికి బయలుదేరారు.

ఇంటిగేటుదాకా వచ్చిన సీతాలునుచూచి రాధ 'సీతాలు ఆఫీసుకు వెళ్ళడానికి కారువస్తే తీసుకవెళ్ళమను. పెండ్లి చూచుకొని నేను ఆఫీసుకు వస్తాను అని చెప్పు' అని యిరు వురు యింటినిదాటి రోడ్డున వచ్చారు.

ఇంతలో ఒక టాక్సీరాగా గోపి, 'టాక్సీ' అని పిల వడంలో టాక్సీ వారిముందర ఆగింది. రాధాదేవి వెనుక డోరుతెరచి గోపిని ఎక్కమన్నది. కాని సంకోచిస్తూ, ముందర కూర్చుంటాను అక్కా, అన్నాడు.

రాధాదేవి ఫరవాలేదు, కూర్చో అని బలవంతాన వెనుక సీట్లో కూర్చోపెట్టి, తాను కూర్చున్నతర్వాత గాంధీనగర్ పోనివ్వు అన్నది.

మరో 10 నిముషాల్లో రంగన్న యింటిముందు టాక్సీ ఆగింది. మంగళతోరణాలు, అరటిచెట్లు యిరువైపుల వుంది పెండ్లిమంటపము అందంగా అలంకరించివున్నది: రాధాదేవి టాక్సీడబ్బులిచ్చి వారు దిగగానే రంగన్న 'నమ స్కారమమ్మ' రండి! అని నమస్కరిస్తూ స్వాగతం పలి కాడు. గోపిబాబునుచూచి, 'రండిబాబు' అన్నాడు.

ముగ్గురు పెండ్లి పందిరిలోనికి వెళుతూ 'రంగన్నా, గోపి లాగా నీవు నాకు ఆత్మీయుడివి. నాకుగాని పెండ్లి అయి వుంటే గౌరిలాంటి అమ్మాయి వుండేదేమో. గౌరి నా కుమార్తెలాగ భావించి వచ్చాను అన్నది.

రంగన్న పెండ్లికొడుకు తల్లి తండ్రులను బంధువులను పరిచయం చేశాడు. కల్యాణమంటపంముందు చాల ఇనుప కుర్చీలు వేసివున్నది, అందరు పెండ్లికి వచ్చి కూర్చొని వున్నారు.

బాబు, రాధాదేవితోపాటు గౌరిని చూడటానికి లోనికి వెళ్లాడు. ముస్తాబు చేసుకొంటున్న గౌరి రాధాదేవినిచూచి, తల్లినిచూచిన బిడ్డలాగ 'అమ్మా' అంటూ పరుగునవచ్చి కౌగలించుకొన్నది.

ఆటుతర్వాత, 'అమ్మా! మీరు వస్తారో, రారో అని నా మనస్సులో సందేహంతో భయపడ్డాను' అని తనలోని సందేహాన్ని చెప్పింది గౌరి.

రాధ గౌరిముఖం రెండు అరచేతులతో పట్టుకొని 'నా చిన్నారి గౌరమ్మపెండ్లికి రాకుండావుంటానామ్మా' అని దీక్షగా రెండుసెకండ్లు కండ్లు ఆర్పకుండా చూసి 'అమ్మా గౌరి యీరోజు నీకు పెండ్లికళ వుట్టిపడుతుందమ్మా. నా కండ్లే నీకు దిష్టిపడేలాగ వుంది, అని బుగ్గమీద తన చేతులతో నల్లనిచుక్క వుంచింది,

గౌరి వెంటనే కాళ్ళకు నమస్కరించగా 'అమ్మ మనసు నొప్పించకుండా, భర్తకు తగినవిధంగావుంటూ, పిల్లపాపలతో నిండు నూరేండ్లు ముత్తయిదువులాగ వర్ధిల్లాలి అని అక్షింతలు నెత్తిమీద చల్లింది.

గోపీబాబుకూడ గౌరినిచూచి ఎంతో సంతోషించాడు. 'అక్కా! గౌరిని చేసుకొన్నవాడు ఎంతో అదృష్టవంతుడై వుండాలి' అన్నాడు. ఆమాటలకు గౌరి సిగ్గుతో తల వంచుకొన్నది.

రంగన్న రాధాదేవిని పిల్చుకవెళ్ళి ముందరిసీటులో కల్యాణమంటపంప్రక్కన కుర్చీవేసి కూర్చోపెట్టాడు. పెండ్లికొడుకు హోమం చేస్తూవుండడం చాలాసేపు జరగడంతో, పెండ్లికుమార్తెను పురోహితులవారు పిలవడం మొదలుపెట్టారు. గోపీబాబు అమ్మగారిప్రక్కన కూర్చొనకుండా దూరంగా నిలబడి వివాహమహోత్సవాన్ని చూడసాగారు.

పెండ్లికొడుకు, పెళ్ళికూతురు యిద్దరు మంటపంలో వుంటున్నారు. మంగళసూత్రం కట్టడానికి 5 నిమిషాలు వుండనగా పురోహితులు మంత్రపఠణము జోరుగా చెప్పసాగాడు.

రంగన్నను ఎవరో పిలవగా లోనికి వెళ్ళాడు. చాలా సేపువరకు రాలేదు. ఎవరితోనో మాట్లాడాడు ఫలితం లేకుండా పోయింది. చేతులు పట్టుకొని 'బావగారు, చేతులు కావు, కాళ్లు అనుకోండి. తల్లి లేని అమ్మాయికి ద్రోహం చెయ్యకండి. ఈ ఐదువేలు తీసుకోండి, మిగత ఐదువేలు మూడునెలల్లో యిస్తాను' అని ప్రాధేయపడ్డాడు.

అతను 'చాలు చాలు లేవయ్యా! ఇదిగో అదిగో ఇస్తానని ఎగరగొట్టావు. పెండ్లి అయినతర్వాత ఏమి యివ్వగలవు. చేతికి చిప్ప. నీలాంటి మాటమీద నిలబడలేనివారి దగ్గర పెండ్లిసంబంధం కుదుర్చుకోవడం నాదే బుద్ధి తక్కువ' అని కోపంతో రూమునుండి యివతలకు వచ్చి పెండ్లి మంటపంలోవున్న పెండ్లికొడుకు చెయ్యిపట్టుకొని 'రారా! యీ పెండ్లి జరుగదు' అని సంతలో ఆవును యీడ్చుకవెళ్లేవిధంగా యీడ్చుకవెళ్ళాడు. రంగన్న అతని కాళ్ళమీదపడి 'బాబు నాతల్లికి అన్యాయం చెయ్యకండి. తల్లిలేనిబిడ్డ' అని ఏడుస్తూ చెప్పసాగాడు.

కాని అతను 'హూ' అని కాలు విదిలించుకొని, మన వాళ్ళంతా రండ్రా-అని వెళ్ళిపోయాడు.

అయిదునిముషాల్లో యీవిధంగా జరిగిందిచూచి రాధాదేవి ఆశ్చర్యంతో చూచింది, గౌరి పెండ్లిపీటలో ఏడుస్తూ కూర్చొన్నది. రంగన్న కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్నాడు, వచ్చినవాళ్ళు ఏమి చెయ్యలేని నిస్సహాయస్థితిలో చూస్తూ వుండసాగారు.

రాధాదేవి మనసులో అనేక ఆలోచనలు బయలుదేరింది. 'ఏమిటి నా ఆశీస్సులు గౌరికి ఫలించలేదే!' నాలాంటి దౌర్భాగ్యురాలికి, పవిత్రమైన పెండ్లిండ్లకు, వెళ్ళేఅర్హత లేదా? ఏ ఒక్కరికి ఆశీర్వదించకూడదు అని పరిపరివిధాలుగా ఆలోచించసాగింది.

దూరంగా చేతులుకట్టుకొని యిదంతా చూస్తున్న గోపిబాబువైపు చూచింది. మనసులో ఒక ఆలోచన మెదలింది, వెంటనే అందరినిచూచి, 'మిత్రులారా అందరూ కూర్చోండి.

R.K.S. KNITTINGS TIRUPUR

Regd. No. 342215

మా ప్రత్యేక తయారింపులు : :

- 100% ఫైన్
- పాయల్ ఫైన్
- జిప్పీ ఫైన్
- మైసన్ ఫైన్
- రాకెట్ ఇంటర్ లాక్

Phone: 22016

**R. K. S. Knittings**

43, Cauvery St, TIRUPUR - 638 602.

ఈపెండ్లి జరిగితీరుతుంది' అని వస్తున్న కన్నీళ్ళు తుడుచుకొని రంగన్ననులేపి లోనికి తీసుకవెళ్ళుతూ 'గోపి నాతో రా' అన్నది; గోపి ఏడుస్తున్న రంగన్నను పట్టుకొని ముగ్గురు ఒక గదిలో వెళ్ళారు.

రంగన్నను ఒక కుర్చిలో కూర్చోపెట్టి 'రంగన్నా ఏడవకు, యీపెండ్లి జరుగుతుంది, కట్నాలతో ఆడపిల్లల గొంతు కోసేవారికి గుణపాఠం జరిగేలాగ చేస్తాను' అని వుద్రేకంతో అంటూవుంటే....

రంగన్న ఏడుస్తూ, 'అమ్మా! ఎలాగ జరుగుతుందమ్మా, నా చిన్నారిచిట్టితల్లిని ఎవరుకానీ కట్నంలేకుండా చేసుకొంటారు' అని చెప్పలేక, అయిపోయింది. నా చిట్టితల్లికి వివాహం చెయ్యాలనివుంటేను దానికి ఆవ్రాత లేకుండా భగవంతుడు చేశాడు. యిక నేను బ్రతికి ఎవరికి సుఖం' అని చేతులతో ముఖం కప్పుకొని ఏడ్చాడు.

రాధాదేవి బాధగా గోపిబాబునుచూస్తూ రెండు నిముషాలతర్వాత అతనిచేతులు పట్టుకొని 'బాబు! యివి చేతులు కావు. యీ సంఘటన చూస్తూవుంటే నా కన్నబిడ్డకే యీ ఘోరం జరిగినట్లు వుంది. నామాటకు విలువనిచ్చి, నాకు సంతోషం కలుగజేస్తావని ప్రార్థిస్తున్నాను. తమ్ముడూ; గౌరిని నీవు పెండ్లి చేసుకో' అన్నది,

ఆమాటలు విన్న గోపిబాబు 'అక్కా! మీరు యింతగా అడగాలా. తమ్ముడూ. యీపెండ్లి చేసుకో అంటే మీమాట కాదనేశక్తి నాకు లేదు. అయినా గౌరిని చేసుకొన్నవాడు, అప్పుడు చెప్పినట్లే యిప్పుడు చెప్తున్నాను. చాలా అదృష్టంగానే వుంటాడు. మీయిష్టమే నాయిష్టం' అని చెప్పడంతో ...

'తమ్ముడూ!' అని గోపిబాబును కౌగలించుకొని, 'చాలు తమ్ముడు చాలు! యీజన్మకు యీ ఆనందం చాలు. భర్తకు దూరమై, ప్రాణంగాచూచే నా బావకు దూరమైవుండే నా ఆశీర్వాదానికి ఫలితం లేకుండాపోతుందో అని భయపడ్డాను. కాని....కాని....నా మంచిమనసును ఆ భగవంతుడే గుర్తించి, నిన్ను నాకు తమ్ముడుగా అనుగ్రహించాడు. నీవు చేసిన యీమేలు ....' అని అంటూవుండగానే గోపి రాధాదేవి నోటినిమూసి అంతమాటలు అనకు. తల్లి తండ్రి ఎవరూలేని నాకు మీరు అమ్మగా, అక్కకండి, ఆసైన కనుపించేదైవంగా నాకు సాక్షాత్కరించారు. మీ మాట నేను వేదంగా భావిస్తున్నాను' అన్నాడు.

వీరిమాటలు విన్న రంగన్న ఆనందంతో 'బాబు నా కూతురికాపురం నిలబెట్టావు. సముద్రంలో మునిగిపోయే నాకు నీవు చేయూత నిచ్చావు, అమ్మా, మీ మేలు మరువనమ్మా' అని చేతులెత్తి నమస్కరిస్తూవుండగా, రాధాదేవి వారించింది.

మరో ఐదు నిముషాల్లో గోపిబాబు పెండ్లికొడుకులాగా ముస్తాబై పెండ్లిపీటలమీద కూర్చొన్నాడు.

రాధాదేవి గౌరిదగ్గరకువెళ్ళి మెల్లగా చెవిలో 'అమ్మాగౌరి! గోపితో పెండ్లి సమ్మతమేనామ్మా అనగానే ...

గౌరి రాధాదేవి చేతులు పట్టుకొని ఏడుస్తూ, తన కన్నీళ్ళతో కడుగుతూ, 'అమ్మా! మీరు నిజంగా మానవులు కారు. సాక్షాతు నన్ను కాపాడిన లక్ష్మిలాంటి వారమ్మా! మీరు ఏపని చేసినమా మంచిగానే జరుగుతుంది' అని ఏడుస్తూ చెప్పసాగింది.

ఇంతలో పురోహితుడు మాంగల్యధారణకు టైం అయిపోయిందంటూ గోపిచేతిలో మంగళసూత్రమిచ్చి కట్టమని మంత్రాలు గట్టిగా చెప్పసాగాడు. మేళతాళాలు మ్రోగుతూవుండగా గోపి తనచేతితో గౌరిమెడలో మాంగల్యం కట్టాడు.

ఆ దృశ్యంచూచి తనమనసులోనే 'భగవంతుడా! ఈజన్మలో ఒక దంపతులిద్దరికి పెండ్లిచేసి కొంత పుణ్యం సంపాదించుకొన్నాను. ఈజన్మ లేకపోతేను, మరుజన్మలో అయినా నాకు భర్తతో కలిసివుండేవిధంగా అనుగ్రహించు అని ప్రార్థించసాగింది రాధాదేవి.

(ఇంకావుంది)

TRADE MARK
MEXICO
KNITTING MILLS

ఎల్లప్పుడూ - మాచే తయారుచేయబడిన

♦ పావ్ లిన్ ♦ విజయ్ ♦ సిల్వర్
♦ అనిన్ ♦ బాబి ♦ రోలెక్స్

బనియన్లనే వాడండి. అవి బనియన్లకెల్లా అత్యుత్తమమైనది.

Phone: 22016
MEXICO KNITTING MILLS
43-A, Cauvery St—TIRUPUR - 638602